# సారీలతో సరి

- వై.కె.మూర్తి



సుశీల ఒక ప్రైవేట్ కంపెనీలో క్లర్క్‌గా చేరి మొదటి నెల జీతం అందుకుని ఆనందంతో మురిసిపోయింది. తన భర్త సుధీర్ ఓ మూడువేలు జీతం తెస్తాడు. తనకో రెండు వేలు జీతం. ఇకనుంచి తమకెలాంటి ఇబ్బందులూ ఉండవు. సంసారం హాయిగా గడిచిపోతుంది. తన మొదటి సంపాదన నాన్నకు పంపాలి. ఓ ఐదొందలు తను అట్టే పెట్టుకుని పదిహేనొందలు డ్రాఫ్ట్ తీసి తండ్రికి పంపింది. ఇలా పంపినందుకు ఆయన ఏమీ అనుకోరు కదా! అయినా సుధీర్ మనస్తత్వం తనకి బాగా తెలుసు. కట్నం ఆశించకుండా పెళ్ళిచేసుకున్న విశాల హృదయుడు - ఇంత చిన్న విషయాన్ని సీరియస్‌గా తీసుకొనేంత సంకుచిత మనసు కలవాడుకాడు. తను చేసిన పనిని తప్పక హర్షిస్తాడు. ఆమె ఇల్లు చేరుకునేసరికి తలుపులు తెరిచే ఉన్నాయి. ఎంత సర్ది చెప్పుకున్నా గుండెల్లో ఏదో 'కంపనం' లాంటిది వినిపిస్తూనే ఉంది. సుధీర్ హాల్లో కూర్చొని పేపర్ చూస్తున్నాడు. సుశీలను చూసి పేపర్ బల్లమీద పడేశాడు. "సుశీ! ఈవేళ "జాలీడే" వంట ఏర్పాట్లు చేయకు. అలా సరదాగా ఏ పిక్చర్‌కో పోయి హోటల్లో భోంచేసేద్దాం ఓకే!" అన్నాడు. సుశీల ఎగిరి గంతేసినంత పని చేసింది "అబ్బాయిగారూ! మంచి ఉషారులో ఉన్నారే, ఏమిటి విశేషం?" "అదేమిటి సుశీ! ఇవ్వాళ తొలి జీతం అందుకొని వస్తానన్నావు, మరి పార్టీ చేయవా" అన్నాడు నవ్వుతూ సుధీర్. "ష్యూర్! ఉండండి. మొహం కడుక్కుని కాఫీ చేసి పట్టుకొస్తా" అని పరిగెత్తబోయింది. "అశ్రమేం లేదు లేవోయ్. కాఫీ ఫ్లాస్కులో రెడీగా ఉంది. ఇక సుశీలగారు త్రాగడమే తరువాయి" అన్నాడు చిలిపిగా.

"అరె, మీరు చేశారా! చాలా థాంక్సండీ" అంటూ సుశీల బాత్‌రూంలోకి పరిగెత్తింది. డ్రస్ లేసుకుని వచ్చి "ఏమండీ! శ్రీవారూ! ఏదిలా చేయి చాపండి, ఇదిగోనండి మీ అర్ధాంగి ఫస్ట్ సాలరీ" అంటూ ఐదొందల రూపాయల నోటులు అతని చేతికిచ్చింది. "జీతంలో పదిహేనొందలు నాన్నకి పంపానండి, మీరేమనుకోరనే ధైర్యంతోనే..." సుశీల మాటలు తక్కున మధ్యలోనే ఆగిపోయాయి. అంతవరకు అతి ప్రసన్నంగా ఉన్న అతని ముఖం క్షణంలో గంభీరమైపోయింది.

ఇంతవరకూ సుశీల గుండెల్లో అజ్ఞాతంగా

ఉన్న గుబులు ఆమె మొహంలోకి ఒక్కసారిగా పెల్లుబికింది. "ఆ వివరాలన్నీ ఇక నాకెందుకులే! ఇవి కూడా నాకెందుకులే. ఏం చేసుకుంటావో, నీజీతం నీ ఇష్టం- అని నోటులు బల్లమీద పడేసి విసురుగా బయటకు నడిచాడు. అతి ఉల్లాసకరంగా ఉన్న వాతావరణం క్షణంలో భయంకరంగా మారిపోయింది. సుశీల మనసు అవమానంతో కుతకుతలాడిపోయింది. రోషంతో స్వాభిమానంతో ఆమె హృదయం బుసలు కొట్టింది. అనుకోని ఈ హఠాత్సంఘటనకి ఆమె మనసు బాగా దెబ్బతింది. తను ఉద్యోగంలో చేరిన తర్వాత అందుకున్న తొలి జీతం ఇది. రిటైర్ అయి ఇంట్లో ఉంటున్న తన తండ్రికి డబ్బు పంపుకోవడానికి తనకి హక్కు లేదా! ప్రతి నెలా సుధీర్ తన జీతంలో రెండేసి వందలు వాళ్ళ ఇంటికి పంపిస్తుంటే - తనెప్పుడైనా బాధపడిందా? తగవులాడిందా! మరిప్పుడు తన సంపాదన తన తండ్రి తినడానికి హక్కు లేదా? తనకు జన్మనిచ్చి పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పి, ఇంతదాన్ని చేసిన తల్లితండ్రులకిచ్చి సంతోషపరచే అదృష్టం కూతురికి లేదా! ఛీ! ఛీ! ఈ మగవాళ్ళంతా ఒక్కటే! ఒట్టి స్వార్థపరులు. బల్లమీద పడేసిన డబ్బుని డ్రాయర్లో పడేసి వంటగదికేసి నడిచింది సుశీల. రాత్రి తొమ్మిది గంటలయినా సుధీర్ జాడ లేదు. వంటలు చల్లారిపోయాయి. వికలమైపోయిన మనసుతో మంచంమీద వాలిపోయింది సుశీల. ఆ మనసులో ఏదో సంఘర్షణ బయలుదేరింది. ఉవ్వెత్తుగా ఎగసిపడుతున్న భావావేశాలకు ఆమె తట్టుకోలేక సతమతమవుతోంది. వీధి గుమ్మం చప్పుడయింది. చప్పున లేచి తలుపు గడియతీసింది. ఎదురుగా సుధీర్! అతనితో ఏమని మాట్లాడాలో తోచలేదు సుశీలకి. మౌనంగా వంట గదిలోకి వెళ్ళి భోజనం టేబిల్ మీద సర్దింది. సుధీర్ ఆమెని పిలవలేదు. అతను భోజనం చేసిన చప్పుడు లేదు. సుశీలకి చెప్పలేనంత విరక్తి, దుఃఖం ముంచుకొచ్చాయి. రోషంతో, స్వాభిమానంతో ఆమె గుండెలు మండిపోతున్నాయి. తనకీ భోజనం చేయాలనిపించలేదు. వంటిల్లు గడియవేసేసి మంచం మీద వాలిపోయింది. అలానే సుధీర్ పరిస్థితి ఉంది. హాల్లోని సోఫాలో అటూ ఇటూ దొర్లుతున్నాడు. అతని మనస్సంతా చికాగ్గా ఏదోలా అయిపోతోంది. అతన్ని ఒకే ప్రశ్న తొలిచివేస్తోంది. తను ఎందుకలా తొందరపడ్డాడు? సుశీల మనసు ఎంత గాయపడిందో? ఆమె మొహం చూడడం ఎలా? పశ్చాత్తాపం అతని మనసులో ఆవరించుకుపోయింది. మర్నాడు - యధావిధిగా పదిగంటలకు భోజనాలు ముగించుకొని సుధీర్, సుశీల ఆఫీస్‌లకి బయలుదేరారు. ఎవరి మొహాల్లోనూ కళా కాంతుల్లేవు. ముక్తసరికి మాటలతోనూ ఎడమొహం, పెడమొహంతోనూ గడిచిపోయింది ఆ కాస్తకాలం. ఆఫీస్‌కెళ్ళి పెన్ కోసం జేబులో చేయిపెట్టిన సుధీర్ చేతికి ఒక కాగితం మడత దొరికింది. తీసి చూశాడు.

"సుధీర్! రాత్రంతా ఆలోచించాను. నేను చేసింది పొరపాటేనని గ్రహించాను. ఇక ముందెప్పుడూ - మీతో చెప్పకుండా - మీతో సంప్రదించకుండా ఏపనీ చేయను. ఈసారికి ఈ తప్పిదాన్ని క్షమించమని అడుగుతూ!"

- సుశీల

సరిగ్గా అదే సమయంలో - హేండ్‌బాగ్‌లో దొరికిన చీటీని విప్పి చదువుకుంటోంది సుశీల.

"సుశీ డియర్! నిన్న నా ప్రవర్తనకి 'చాలా' సిగ్గుపడుతున్నాను. రాత్రంతా మనోవ్యధతో కుమిలిపోయాను. చాలా తొందరపడ్డానుకదూ! నా పొరపాటును క్షమించవా? ఇంకెప్పుడు నిన్నిలా కించవర్చను. ఈ రాత్రి నా గుండెలమీద వాలి నన్ను క్షమించానని మనసారా చెబుతావు కదూ!"

❋


| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

## ఉచితంగా పాల్గొనండి!
## 8.5 లక్షల బహుమతులు గెలుచుకోండి

| | | |
|---|---|---|
| | | 10 |
| | 9 | |
| 8 | | |

**స్పెషల్ బహుమతులు :** మారుతికారు, హీరోహోండా మోటర్ సైకిల్, చేతక్ స్కూటర్, కలర్ టీ.వి. ఫ్రిడ్జ్, ఎయిర్ కూలర్, వాషింగ్ మెషీన్,

**కన్సోలేషన్ బహుమతులు :** కామెరా, టూ-ఇన్-వన్, ఫ్యాన్. బంగారుగొలుసు, చీరలు, గడియారం.

పైన చూపించిన విధంగా 5 నుండి 13 వరకు గల అంకెలను ఒక్కసారి మాత్రమే ఉపయోగించి తొమ్మిది గళ్ళని నింపాలి. అలా నింపిన అంకెల మొత్తం అడ్డంగానో, నిలువుగానో, కుడినుంచో, ఎడమనుంచో ఎటువైపు కూడిన మొత్తం 27 రావాలి. ఈ మాజిక్ గళ్ళని పూర్తి చేసి పోస్టు కార్డుపైనో, ఇన్‌లాండ్‌లెటర్‌లోనో, తెల్లకాగితంపై వేసి కవరులోనోపెట్టి పది రోజులలోగా అందేలాగ ఈ క్రింది అడ్రస్‌కు పంపించండి. ముందు చేరే 2000 ఎంట్రీలకు ఆటోమేటిక్ కామెరా బహుమతిగా పంపబడుతుంది.

**YUVARAJ BHAWAN (S) P. O : LALBIGHA (GAYA)**